

ముగిసిన పునఃప్రతిష్ఠాపన

పర్వతగిరిలోని పర్వతాల శివాలయంలో మూడ్రోజులపాటు వైభవంగా నిర్వహించిన పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాలు శనివారం ముగిశాయి. - 8లో▸



లోకో వర్క్ బెంచెస్ ప్రారంభం

కాజీపేటలోని డీజిల్ లోకోషెడ్‌లో లోకో వర్క్ బెంచెస్, వర్క్ గేజెస్‌ను దక్షిణ మధ్య రైల్వే అధికారులు శనివారం ప్రారంభించారు. - 8లో▸

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం 32.0^{0} / 19.0^{0}

జిల్లాలో ఉదయం వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. మంచుతో పాటు చలి తీవ్రత ఉంటుంది. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

న్యూస్‌రీల్

10 నుంచి పీజీ సెకండియర్ పరీక్షలు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో పీజీ కోర్సుల సెకండియర్ విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షలు (రెగ్యులర్, ఎక్స్, ఇంప్రూవ్‌మెంట్ 2022–23) ఫిబ్రవరి 10 నుంచి నిర్వహించనున్నట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి జ్యోతి శనివారం తెలిపారు. ఎంఏ హిందీ, ఇంగ్లిష్, తెలుగు, సంస్కృతం, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిస్టరీ, ఎకనామిక్స్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అండ్ జనరల్ స్టడీస్, ఎంకామ్ (జనరల్, ఎఫ్ఏ, సీఏ, అండ్‌బీ అండ్ ఎల్), ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమేటిక్స్, అప్లైడ్ మ్యాథమేటిక్స్, బాటనీ, జువాలజీ, జియాలజీ, బయోటెక్నాలజీ, మైక్రో బయాలజీ, స్టాటిస్టిక్స్, బయోకెమిస్ట్రీ, సైకాలజీ, కంప్యూటర్ సైన్స్, ఎంటీఎం, ఎంఎస్‌డబ్ల్యూ అండ్ ఎంహెచ్‌ఆర్‌ఎం కోర్సుల సెకండియర్ విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 10, 13, 15, 17, 20, 22 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

సెంట్రల్ జోన్ డీసీపీగా అబ్దుల్ బారి



వరంగల్ క్రైం: వరంగల్ సెంట్రల్ జోన్ నూతన డీసీపీగా మహమ్మద్ అబ్దుల్ బారి శనివారం బాధ్యతలు స్వీకరించారు. రెండ్రోజుల క్రితం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు బదిలీపై వెళ్తున్న అశోక్‌కుమార్ నుంచి సెంట్రల్ డీసీపీగా బారి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా సెంట్రల్ జోన్ పరిధి ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు నూతన డీసీపీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ బారి 1989 సబ్‌ఇన్‌స్పెక్టర్ పోలీస్ శాఖలో చేరి వివిధ హోదాల్లో పనిచేశారు. 2003లో మామునూరు పోలీస్ శిక్షణ కళాశాలలో ఫ్యాకల్టీగా పనిచేశారు. డీసీపీ హైదరాబాద్ సీసీఎస్ నుంచి బదిలీపై వచ్చి ప్రస్తుతం సెంట్రల్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టారు.

కమలాపూర్‌లో శిలాఫలకం గద్దె కూల్చివేత



కమలాపూర్: కమలాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం నిర్మించిన శిలాఫలకం గద్దెను కొందరు శుక్రవారం అర్ధరాత్రి కూల్చివేశారు. రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ ఈ నెల 31న కమలాపూర్‌లో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో ఎస్సీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శిలాఫలకం గద్దె నిర్మించారు. దీన్ని కొందరు రాత్రికి రాత్రే కూల్చేశారు. గమనించిన ఎస్సీ కాలనీవాసులు శనివారం అక్కడ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ సుమారు 50 ఏళ్ల క్రితం తోళ్ల పరిశ్రమకు ఎకురంన్నర స్థలాన్ని కేటాయించారని, కొన్నాళ్ల తర్వాత ఆ పరిశ్రమ మూతపడడంతో అక్కడ పాఠశాల సైతం నిర్వహించారని తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. హాల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఇటీవల కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారని, ఈ నెల 31న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడానికి శిలాఫలకం గద్దె నిర్మించినట్లు తెలిపారు. కమలాపూర్‌కు చెందిన పుల్ల అన్వేష్, పుల్ల యేసోబు, పుల్ల పున్నమయ్య ఆ భూమి తమదని భూ ఆక్రమణకు పాల్పడడానికి యత్నించి శిలాఫలకం గద్దెను కూల్చి వేశారని కాలనీవాసులు ఆరోపించారు. సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ సంజీవ్ ఆధ్వర్యంలో పోలీసులు ధ్వంసమైన శిలాఫలకం గద్దెను పరిశీలించారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పుల్ల అన్వేష్, యేసోబు, పున్నమయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

సీఐడీ అదనపు డీజీపీని కలిసిన సీపీ



వరంగల్ క్రైం: తెలంగాణ రాష్ట్ర సీఐడీ అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ను శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ (సీపీ) రంగనాథ్ మర్యాద పూర్వకంగా కలిశారు. సీఐడీ అదనపు డీజీపీకి సీపీ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌పీఎల్ క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, నాగుర్ల



ఎస్‌పీఎల్ పోటీలు ప్రారంభం

- వివరాలు 8లో▸

వరంగల్ ములుగు రోడ్డులోని లాల్‌బహదూర్ కళాశాల మైదానంలో శనివారం సాక్షి మీడియా ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పోటీలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, 'కుడా' చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, రైతు రుణ విముక్తి చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ముఖ్య అతిథులకు సుధాకర్ పీవీసీ కంపెనీ వరంగల్ బ్రాంచ్ మార్కెటింగ్ మేనేజర్ సీహెచ్. మధుమోహన్, సీనియర్ సేల్స్ ఆఫీసర్ టి.రాజు, సాక్షి సిబ్బంది స్వాగతం పలికారు. మొదటి రోజు మూడు మ్యాచ్‌లు నిర్వహించారు. - రామన్నపేట



చిరంజీవి, రాంచరణ్‌లను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు



ఓరుగల్లు ప్రజల ప్రేమ స్వచ్ఛమైనది

- 'వాల్తేరు వీరయ్య విజయ విహార' సభలో మెగాస్టార్ చిరంజీవి
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రాంచరణ్

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో శనివారం రాత్రి వాల్తేరు వీరయ్య విజయ విహారం విజయోత్సవ సభ జరిగింది. వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. సినిమా హీరో, మెగాస్టార్ చిరంజీవి, హీరో రాంచరణ్ చిత్రబృందం సినిమా విశేషాలను పంచుకున్నారు. అభిమానులు చిరంజీవి, రాంచరణ్‌ను గజమాలతో సత్కరించారు. మెగాస్టార్ మాట్లాడుతూ.. ఓరుగల్లువాసుల ప్రేమ, ఆప్యాయత ఎంతో స్వచ్ఛమైనవని, ఈ ప్రాంతంపై ఉన్న అభిమానాన్ని చాటిచెప్పారు.

- వివరాలు 8లో▸ - హన్మకొండ చౌరస్తా

తీరని స్పౌజ్ టీచర్ల కష్టాలు

- స్కూల్ అసిస్టెంట్లకే బదిలీలు
- ఎస్జీటీల పరిస్థితేంటి?

విద్యారణ్యపురి: 317 జీఓ ద్వారా ఉపాధ్యాయులుగా పని చేస్తున్న భార్యాభర్తలు చెరో జిల్లాకు కేటాయించబడ్డారు. గత 13 నెలలుగా ఇబ్బందులు పడుతూ విధులు నిర్వర్తిస్తున్నారు. స్పౌజ్ కేటగిరీ ఉపాధ్యాయులు ఒక ఫోరంగా ఏర్పడి ప్రభుత్వానికి అనేక విధాలుగా వినతి పత్రాలు అందిస్తూ వస్తున్నారు. విస్తృతంగా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో ఇటీవల పెద్ద ఎత్తున ఆయా టీచర్లు తమ పిల్లలతో కలిసి ఆందోళనలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం దిగొచ్చి స్కూల్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న స్పౌజ్ ఉపాధ్యాయులకు మాత్రమే బదిలీలు కల్పించింది. మిగతా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు (ఎస్జీటీ), పీఈటీ, భాషా పండితులకు బదిలీకి అవకాశం కల్పించకపోవడం వారిని తీవ్ర మనోవేదనకు గురిచేస్తోంది.

ప్రభుత్వం స్పందించాలి..

2010లో వివిధ జిల్లాల నుంచి తమ స్పౌజ్ వద్దకు బదిలీ అయిన వారు సుమారు 11 ఏళ్ల నుంచి కనిష్ఠంగా 4 ఏళ్ల వరకు తమ సర్వీసును వదులుకొని తమ స్పౌజ్ పని చేసే జిల్లాలకు బదిలీ అయ్యారు. వారు 2018లో ఎనిమిదేళ్ల లాంగ్ స్టాండింగ్ మరియు వెబ్ కౌన్సెలింగ్ కారణంగా మళ్లీ స్పౌజ్‌గా పని చేస్తున్న జిల్లా నుంచి దూరంగా కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ప్రభుత్వం ఎప్పటికైనా తమకు మళ్లీ బదిలీ చేస్తుందని దరఖాస్తులు చేస్తున్న తరుణంలో భార్యాభర్తలు ఒకే చోట పని చేయాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ కూడా ఇచ్చారు. కానీ జీవో 317 ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కొత్త స్థానికత అమలులో వారు గతంలో కోల్పోయిన సర్వీసును పరిగణింపని కారణంగా జూనియర్లుగా గుర్తించబడ్డారు. కొందరు తమ స్పౌజ్ పనిచేస్తున్న జిల్లా, జోన్‌లను విడిచి వేరొక జిల్లాకు, జోన్‌కు కేటాయింపబడ్డారు. ఉద్యోగ జీవితంలో 11 ఏళ్ల సర్వీసు కోల్పోయారు. స్పౌజ్ పని చేస్తున్న జిల్లాలో కేవలం ఎనిమిదేళ్లు పనిచేయడం కోసమేనా? మాకు ఏమిటీ శిక్ష అని వాపోతున్నారు. అధికారులు ఖాళీలు లేవని ప్రకటిస్తూనే మరోవైపు వితంతువులను, అప్పీళ్లను, చెక్ స్లిప్ బదిలీలు చేస్తూ కుటుంబపరంగా ఆర్థిక పరంగా ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఎస్జీటీ స్పౌజ్ ఉపాధ్యాయులను కనికరించచడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేసి తమ కుటుంబాల్లో వెలుగులు నింపాలని వారు కోరుతున్నారు. వివిధ జిల్లాల నుంచి హనుమకొండ జిల్లాకు 54 మంది స్పౌజ్ కేటగిరీలో బదిలీ అయితే వారిలో 53 మంది ఎస్ఏలు ఒకరు ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం ఉన్నారు. ఒక్క ఎస్జీటీని కూడా బదిలీ చేయడంలేదు.

ఎస్జీటీల బదిలీకి అవకాశమివ్వాలి



నాది హనుమకొండ. కేసముద్రం మండలం ఎంపీపీఎస్ ఎస్టీ కాలనీలో ఎస్జీటీ ఉపాధ్యాయురాలిగా పని చేస్తుండగా 317 జీఓ ద్వారా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ యూపీఎస్ నేరెడుపల్లికి కేటాయించారు. 13 నెలలుగా అక్కడే పని చేస్తున్నా. నాభర్త ఉపాధ్యాయుడిగా హనుమకొండలో పని చేస్తున్నారు. స్పౌజ్ కేటగిరీలో ఎస్జీటీగా హనుమకొండ జిల్లాకు బదిలీ చేయాలి. గతంలో కొంతకాలం సర్వీస్ కోల్పోయాను. స్పౌజ్ కేటగిరీలో ఎస్జీటీలను కూడా బదిలీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

- పి.లావణ్య, ఎస్జీటీ

హనుమకొండలోని డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బాధ్యులు



పైరవీ బదిలీలు ఆపాలి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిరసన ప్రదర్శన

ఉపాధ్యాయుల పైరవీ బదిలీలు ఆపాలని, జీరో సర్వీస్ బదిలీలకు అనుమతించాలని, ఎస్జీటీ, ఎల్‌పీ స్పౌజ్ బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్) హనుమకొండ, వరంగల్ జిల్లాల స్టీరింగ్ కమిటీల ఆధ్వర్యంలో హనుమకొండ డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులకు మార్గదర్శకాలు, షెడ్యూల్ విడుదల చేశాక దొడ్డిదారిన పైరవీ బదిలీలు ప్రభుత్వం చేపట్టడం శోచనీయమన్నారు. వీటిని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బదిలీల్లో కనీస సర్వీస్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎస్జీటీలు, ఎల్‌పీలకు స్పౌజ్ కేటగిరీ బదిలీలు చేయకపోవడం సరికాదన్నారు. పైరవీ బదిలీలు నిలిపేసి వెబ్ కౌన్సెలింగ్ ద్వారా పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఎం.తిరుపతి, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, కడారి భోగేశ్వర్, ఆర్.రమేష్, హనుమకొండ, వరంగల్ జిల్లాల బాధ్యులు పెండెం రాజు, సదాశివరెడ్డి, సత్యనారాయణ, కె.శ్రీనివాస్, బద్దం వెంకటరెడ్డి, జి.వెంకటేశ్వర్లు, ఎ.గోవిందరావు, ఎం.రఘుపతి, టి.కుమార్, కె.యాకయ్య, జి.ఆదిరెడ్డి, ఎం.సంజీవరెడ్డి, జి.ఉప్పలయ్య, లక్ష్మయ్య, అబ్దుల్ అలీమ్, సదానందం, జి.నటరాజ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

హెలిపాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన




హెలిపాడ్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేస్తున్న డీఆర్‌ఓ, ఎమ్మెల్సీ

కమలాపూర్: ఈ నెల 31న రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ కమలాపూర్‌లో పర్యటించనున్న నేపథ్యంలో హెలిపాడ్ ఏర్పాటు కోసం ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి హనుమకొండ డీఆర్‌ఓ వాసుచంద్ర శనివారం స్థల పరిశీలన చేశారు. గూడూరు శివారులోని 143 సర్వే నంబర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహించిన ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అనంతరం ఎంజేపీ గురుకుల పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బండ శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, ముదిరాజ్ కులస్తులు, ఆర్‌ఎంపీ వైద్యులు, హమాలీ సంఘం నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో పాల్గొని 31న కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ పేరాల సంపత్‌రావు, డైరెక్టర్ తక్కళ్లపెల్లి సత్యనారాయణరావు, కేడీసీసీబీ డైరెక్టర్ పొరండ్ల కృష్ణప్రసాద్, తహసీల్దార్ రాణి, ఎంపీడీఓ పల్లవి, బీఆర్ఎస్ నాయకులు పింగిలి ప్రదీప్‌రెడ్డి, తడక శ్రీకాంత్, మాటం అశోక్, కట్కూరి తిరుపతిరెడ్డి, పాక రవి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టీచర్ల బదిలీలకు దరఖాస్తులు షురూ..

- హనుమకొండ జిల్లాకు మరో 21 మంది స్పౌజ్ కేటగిరీ టీచర్లు
- వీరికి నేడు కౌన్సెలింగ్ ప్రక్రియ : డీఈఓ అబ్దుల్ హై
- వరంగల్ జిల్లాకు 10మంది స్పౌజ్ ఉపాధ్యాయులు
- మొత్తం 40మందికి పాఠశాలలు కేటాయించిన డీఈఓ వాసంతి



విద్యారణ్యపురి: హనుమకొండ జిల్లాకు మరో 21 మంది స్పౌజ్ కేటగిరీ టీచర్లను బదిలీపై విద్యాశాఖ ఉన్నతాధికారులు కేటాయించారు. దీంతో జిల్లాకు వచ్చిన వారి సంఖ్య 54కు చేరుకుంది. ఇప్పటికే ఆరుగురు చెక్‌స్లిప్ బదిలీలు (దొడ్డిదారిన) జరిగిన విషయం తెలిసిందే. దీంతో హనుమకొండ జిల్లాకు 60 మంది బదిలీపై కేటాయించడంతో జిల్లాలో ఉన్న 60 వేకెన్సీలు భర్తీ అయినట్లయింది. మరో 21 మంది టీచర్లకు కలెక్టర్ అప్రూవల్‌తో శనివారం రాత్రి కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి పాఠశాలలను కేటాయించేందుకు డీఈఓ ఎండి అబ్దుల్‌హై ఉపక్రమించారు. 21మంది స్పౌజ్ కేటగిరీ టీచర్లలో 20 మంది వివిధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్లు కాగా.. ఒకరు ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం ఉన్నారు. హనుమకొండ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్‌ల పదోన్నతులకు వేకెన్సీల సంఖ్య గణనీయంగా తగ్గినట్లయింది. ఆదివారం ఉదయం 11 గంటలకు 21 మంది స్పౌజ్ కేటగిరీ టీచర్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి పాఠశాలలకు బదిలీలు చేపట్టనున్నట్లు, వారు డీఈఓ కార్యాలయానికి హాజరు కావాలని డీఈఓ తెలిపారు.

వరంగల్ జిల్లాలో..

వరంగల్ జిల్లాలో మరో 10మంది స్పౌజ్ కేటగిరీ స్కూల్ అసిస్టెంట్లను జిల్లాకు కేటాయించారు. అంతకుముందు 30మంది.. మొత్తం 40మందికి శనివారం డీఈఓ వాసంతి కౌన్సెలింగ్ నిర్వహించి కోరుకున్న పాఠశాలలను కేటాయించారు. జిల్లాకు సంబంధించి స్కూల్ అసిస్టెంట్లనుంచి గెజిటెడ్ హెడ్మాస్టర్లుగా పదోన్నతుల సీనియారిటీ జాబితాను ఆర్‌జేడీ కార్యాలయానికి పంపారు.

దరఖాస్తులు షురూ..

టీచర్ల పదోన్నతులు, బదిలీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమైంది. దీంతో ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 30 వరకే సమయం ఉంది. కాగా.. పదోన్నతుల సీనియార్టీ జాబితాలు తప్పుల తడకలుగా ఉన్నాయని ఉపాధ్యాయులు అంటున్నారు. గ్రేడ్–2 హెడ్మాస్టర్ల పదోన్నతులకు సంబంధించి స్కూల్ అసిస్టెంట్‌ల సీనియార్టీ జాబితాను పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీకి డీఈఓ పంపారు. ఆజాబితాను అక్కడ కూడా పరిశీలించనున్నారు.

నేడు సెలవు..

బదిలీలకు దరఖాస్తు చేసే దివ్యాంగ ఉపాధ్యాయులు ప్రిఫరెన్షియల్ కేటగిరీలో వైద్యుల సర్టిఫికెట్లు ఆన్‌లైన్ దరఖాస్తులకు జతచేయాల్సి ఉంటుంది. దరఖాస్తుల ప్రక్రియ ఈనెల 30తో ముగియనుంది. ఆదివారం సెలవు అని సర్టిఫికెట్లు ఇవ్వబోమని సంబంధిత వైద్యాధికారులు చెబుతున్నారు. సెలవు దినం అయినప్పటికీ మెడికల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని దివ్యాంగుల సామాజిక వేదిక వ్యవస్థాపకుడు బిల్లా మహేందర్ సంబంధిత వైద్యాధికారుల్ని కలిసి విన్నవించారు. ఉద్యోగుల పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరారు.

హాస్టల్ వసతి కోసం దీక్ష | విద్యుత్ అందించడంలో అధికారులు విఫలం 10లో▸

ఉత్తర తెలంగాణకే 'హెల్త్‌సిటీ'

- శరవేగంగా వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులు
- ఉమ్మడి జిల్లాకు ఎనలేని ప్రాధాన్యమిస్తున్న కేసీఆర్
- వచ్చే ఏడాది ములుగులో మెడికల్ కాలేజీకి సన్నాహాలు
- రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడి



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, నరేందర్, కలెక్టర్ గోపి



ఇంజనీరింగ్ అధికారులను అడిగి ఆస్పత్రి పనుల వివరాలు తెలుసుకుంటున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో చీఫ్ విప్ వినయ్‌భాస్కర్

సాక్షి, వరంగల్/ ఎంజీఎం : దేశానికే మోడల్‌గా నిలిచేలా కార్పొరేట్ స్థాయిలో వరంగల్ హెల్త్‌సిటీ ద్వారా ప్రభుత్వ వైద్యసేవలు ఒక్క ఉమ్మడి వరంగల్ జిల్లాకే కాదు.. ఉత్తర తెలంగాణ వాసులకు ఎంతగానో ఉపయోగపడతాయని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, మేయర్ సుధారాణితో కలిసి వరంగల్ సెంట్రల్ జైలు ప్రాంగణంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను శనివారం స్వయంగా మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. మొదటగా ఆస్పత్రి భవన నిర్మాణ నమూనాలను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ఆస్పత్రి గ్రౌండ్‌ఫ్లోర్‌ను కలియదిరిగి చూశారు. పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తరహాలో వేగంగా పనులు సాగించాలని సూచించారు. దసరా వరకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

సీఎం కేసీఆర్ వరంగల్‌కు ప్రాధాన్యం..

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు విలేకరులతో మాట్లాడుతూ.. హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌కు సీఎం కేసీఆర్ ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఇక్కడ మెగా టెక్స్‌టైల్ పార్కు కూడా అందుబాటులోకి తీసుకొచ్చి భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేలా చూశారన్నారు. 'ఎంజీఎం ఉత్తమ సేవలు అందిస్తోంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త కొత్త రోగాలు వస్తున్నాయి. వీటిని నిలువరించేందుకు అవసరం మేరకు వసతులు పెరగాలి. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి 24 అంతస్తుల్లో ఇప్పటికే 7 అంతస్తుల నిర్మాణాలు పూర్తయ్యాయి. గతంలో కేసీఆర్ వచ్చిన సమయంలో మరో 250 పడకలు పెంచమనడంతో కాస్త టైం పెరిగింది. వరంగల్ సెంట్రల్ జైలు కూల్చిన సమయంలో ఎంతో మంది కారుకూతలు కూశారు. ఇప్పుడు కళ్ల ముందు ఆస్పత్రి పనులు ఎంతవేగంగా జరుగుతుందో కనిపిస్తుంది' అని అన్నారు. అవయవమార్పిడిలు కూడా ఇక్కడే జరుగుతాయని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రోడ్డు, రైలు మార్గం అనుసంధానంగా ఉన్న వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికే ఎప్పటి నుంచో ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం వాసులు వస్తున్నారని.. ఇప్పుడు కొత్తగా వచ్చే ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అత్యాధునిక వైద్యసేవలు కూడా పొందే అవకాశం ఉందన్నారు. ఆస్పత్రి పనులను శరవేగంగా చేయాలని, అవసరమైతే మూడు షిఫ్టులు పనిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

పేదల కోసమే బస్తీ దవాఖానాలు..

హైదరాబాద్‌లో బస్తీ దవాఖానాల మాదిరిగానే గ్రేటర్ వరంగల్‌లో 10 బస్తీ దవాఖానాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. చిన్నపాటి రోగాలకే ఎంజీఎం ఆస్పత్రి వరకు రాకుండా బస్తీలోనే నయం అయ్యేలా చూస్తున్నామన్నారు. వరంగల్ హెల్త్‌సిటీలో సికిల్ సెల్, తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక వింగ్ అందుబాటులో ఉంటుందన్నారు.

మెడికల్ కాలేజీ వస్తే ఆస్పత్రి వచ్చినట్టే..

మహబూబాబాద్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ గత సంవత్సరం ప్రారంభించామని, వైద్యవిద్య అందుబాటులోకి వచ్చిందని మంత్రి తెలిపారు. ఈ ఏడాది జనగామ, భూపాలపల్లిలో కూడా మెడికల్ కాలేజీలను ప్రభుత్వ రంగంలోకి తేవాలని కృతనిశ్చయంతో ఉందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం ములుగులో కూడా మెడికల్ కాలేజీ తెస్తామన్నారు. మహబూబాబాద్‌లో మెడికల్ కాలేజీ వచ్చిందంటే 650 పడకల ఆస్పత్రి వస్తుందని, 150 నుంచి 200 మంది స్పెషలైజ్డ్ డాక్టర్లు అందుబాటులోకి వస్తారన్నారు. మిగతా ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉంటుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

మతిస్థిమితం లేని యువతిని గర్భవతి చేసిన యువకుడు

- కేసు నమోదు

చిల్పూరు: జనగామ జిల్లా చిల్పూరు మండలం దేశాయితండా శివారు సీతాతండాకు చెందిన మతిస్థిమితం లేని యువతిని భూక్యరెడ్డి అనే వ్యక్తి గర్భవతి చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సీతాతండాకు చెందిన భూక్యరెడ్డి అదే తండాకు చెందిన 20 ఏళ్ల వయసున్న మతిస్థిమితం లేని యువతిపై కన్నేశాడు. కొద్ది రోజులుగా సదరు యువతి తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో మాయమాటలు చెప్పి తన కామవాంఛను తీర్చుకున్నాడు. ఈ క్రమంలో యువతి గర్భం దాల్చింది. ఇటీవల సదరు యువతి అనారోగ్యానికి గురికావడంతో తల్లిదండ్రులు ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లగా గర్భం దాల్చిన విషయం, భూక్యరెడ్డి చేసిన నిర్వాకం బయటపడింది. దాంతో బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు శ్రీకర ఫిజియోథెరపి సెంటర్ ప్రారంభం

హన్మకొండ అర్బన్: హనుమకొండ బాలసముద్రం బస్టాండ్ రోడ్డులోని శ్రీకర హాస్పిటల్స్‌లో ఆదివారం నూతనంగా క్లినిక్ అండర్ ఫిజియోథెరపి సెంటర్ ప్రారంభించనున్నట్లు హాస్పిటల్ చైర్మన్, ప్రముఖ రోబోటిక్ కీలు మార్పిడి శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ అఖిల్ దాడి తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా కీలు మార్పిడి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ప్రముఖ వైద్యులు డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ ఈశ్వర్‌పటేల్, డాక్టర్ రాకేష్ కొమరవెల్లి తదితరులు వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు, కీళ్ల సమస్యలు ఉన్నవారు వినియోగించుకోవాలని సూచించారు. అపాయింట్‌మెంట్ కోసం 77299 90001నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కమిషనరేట్‌లో ఏసీపీల బదిలీలు

వరంగల్ క్రైం: రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాత్రి చేపట్టిన ఏసీపీల బదిలీల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఏసీపీలు బదిలీ అయ్యారు. మామునూరు ఏసీపీగా ఇంతకాలం పని చేసిన ఎ.నరేశ్‌కుమార్ హైదరాబాద్ చీఫ్ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. కమిషనరేట్‌లో సీసీఆర్‌బీ వర్టికల్స్ ఏసీపీగా ఉన్న టి.కృపాకర్ మామునూరు ఏసీపీగా బదిలీ అయ్యారు. వరంగల్ సీఎస్‌బీ ఏసీపీగా ఉన్న ఎస్.కె అబ్దుల్ రహమాన్ కొత్తగూడెం ఎస్‌డీపీఓగా బదిలీ అయ్యారు.

'సాక్షి' ప్రీమియర్ లీగ్ షురూ



చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సుధాకర్ పీవీసీ కంపెనీ వరంగల్ బ్రాంచ్ మార్కెటింగ్ మేనేజర్ సీహెచ్.మధుమోహన్, సీనియర్ సేల్స్ ఆఫీసర్ టి. రాజు



గెలుపొందిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు

- క్రికెట్ పోటీలను ప్రారంభించిన చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- మొదటి రోజు మూడు మ్యాచ్‌లు

రామన్నపేట : వరంగల్ ములుగు రోడ్డులోని లాల్ బహదూర్ కళాశాల మైదానంలో వారం రోజుల పాటు నిర్వహించనున్న 'సాక్షి' ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శనివారం ప్రారంభించారు. కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్ బౌలింగ్ చేయగా వినయ్‌భాస్కర్ బ్యాటింగ్ చేశారు. అదే సమయంలో రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వికెట్ కీపింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని నింపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. 15 ఏళ్ల ప్రయాణంలో 'సాక్షి' మీడియా ప్రజలకు అవసరమయ్యే కథనాలు ప్రచురిస్తూ చైతన్యం తీసుకురావడమే కాకుండా సామాజిక, సేవా కార్యక్రమాలతోపాటు క్రీడా పోటీలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సుధాకర్ పైప్స్ మార్కెటింగ్ మేనేజర్ మధుమోహన్, సీనియర్ సేల్స్ ఆఫీసర్ రాజు, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ అధికారి సదానందం, కళాశాల పీడీ ప్రభాకర్, సాక్షి బ్యూరో ఇన్‌చార్జ్ గడ్డం రాజిరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి విజేందర్‌రెడ్డి, ఈవెంట్ మేనేజర్ సుమన్, సాక్షి కెమెరామెన్ అమర్, సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ వరప్రసాద్, రిపోర్టర్ నరేశ్ పాల్గొన్నారు.

మొదటి రోజు హోరాహోరీ..

- 'సాక్షి' ప్రీమియర్ లీగ్‌లో 24 జట్లు పోటీ పడుతుండగా మొదటి రోజు మూడు మ్యాచ్‌లు నిర్వహించారు. మొదటి మ్యాచ్‌లో కేడీసీ - మాస్టర్ జీ జట్లు తలపడగా టాస్ గెలిచి కేడీసీ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన మాస్టర్ జీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 148 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కేడీసీ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 94 పరుగులకే పరితమైంది. దీంతో 54 పరుగుల తేడాతో మాస్టర్ జీ కళాశాల జట్టు ఘన విజయం సాధించింది. మాస్టర్ జీ కళాశాలకు చెందిన టి.త్రిశూల్ బ్యాటింగ్‌లో 39 పరుగులు, బౌలింగల్‌లో 6 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

- రెండో మ్యాచ్‌లో ఎల్బీ కళాశాల -ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్లు పోటీపడగా మొదట బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎల్బీ కళాశాల జట్టు 9.4 ఓవర్లలో నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. 45 పరుగులతో నవీన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.



రాహుల్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్(ఆర్ట్స్ అండ్ సైన్స్)

- మధ్యాహ్నం ఒంటి గంటకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ - చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ జట్లు తలపడ్డాయి. చైతన్య డీమ్డ్ కాలేజీ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 59 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ జట్టు ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన బి.రాహుల్ 30 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్నాడు.



తలపడుతున్న ఇరుజట్ల క్రీడాకారులు



గెలుపొందిన మాస్టర్ జీ డిగ్రీ కళాశాల జట్టుతో చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



గెలుపొందిన ఎల్బీ కళాశాల జట్టు



శివాలయానికి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు



పాట పాడుతున్న సింగర్ సునీత

ముగిసిన పర్వతాల శివలింగ పునఃప్రతిష్ఠాపన

- పూర్ణాహుతిలో పాల్గొన్న మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి, ప్రముఖులు
- ఉర్రూతలూగించిన గాయని సునీత పాటలు

పర్వతగిరి: వరంగల్ జిల్లా పర్వతగిరిలోని కాకతీయుల కాలం నాటి పర్వతాల శివాలయంలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన జీర్ణోద్ధరణ, పునరుద్ధరణ, శివలింగ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాలు పూర్ణాహుతితో శనివారం ముగిశాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శివలింగ ప్రతిష్ఠను అత్యంత భక్తి ప్రపత్తులు, శ్రద్ధాసక్తులతో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మరో మంత్రి దయాకర్ రావుతో కలిసి నందీశ్వరుడు, మహాగణపతి, శివాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణాహుతిలో పాల్గొన్నారు. లింగ పునఃప్రతిష్ఠ పూర్తయిన తర్వాత వేలాది భక్తులు దర్శనం చేసుకుని అభిషేకాలు నిర్వహించారు. దీంతో పర్వతాల గుట్ట శివ నామస్మరణతో మారుమోగింది. ఇదిలాఉండగా శివ క్షేత్రం పీఠాధిపతి శివస్వామి ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం, పూర్ణాహుతి, పూజా కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం గాయని సునీత సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

మరో శ్రీశైలంగా తీర్చిదిద్దేందుకు కృషి: మంత్రి హరీశ్‌రావు

ఆలయంలో దర్శనం అనంతరం మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. పచ్చని ప్రకృతి నడుమ తూర్పు వైపు పెద్ద గుట్టపై శివలింగాన్ని పునఃప్రతిష్ఠించడం సంతోషంగా ఉందన్నారు. శిథిలావస్థలో ఉన్న శివాలయానికి పునర్జీవం పోయడం వంద కొత్త ఆలయాలను ఏర్పాటు చేయడంతో సమానమని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పర్వతాల శివాలయాన్ని మరో శ్రీశైలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. శివాలయం పునఃప్రతిష్ఠకు పూనుకున్న ఎర్రబెల్లి రామ్మోహన్‌రావును అభినందించారు. అంతకు ముందు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే అరూరి రమేశ్‌లు మాట్లాడుతూ శివాలయాన్ని మరో శ్రీశైలంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని మంత్రి హరీష్‌రావును కోరారు.



పూర్ణాహుతిలో పాల్గొన్న మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు

ప్రముఖుల పూజలు

పర్వతాల శివాలయంలో ప్రభుత్వ చీఫ్విప్ దాస్యం వినయ్భాస్కర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ఒడితెల సతీష్, నన్నపనేని నరేందర్, పరకాల, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్యే శంకర్నాయక్ దంపతులు, జనగామ జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి దంపతులు, హనుమకొండ జెడ్పీ చైర్మన్ సుధీర్కుమార్, టీఎస్ రెడ్కో చైర్మన్ సతీశ్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, పంచాయతీ రాజ్ కమిషనర్ హన్మంతరావు, స్పెషల్ కమిషనర్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్లు రామారావు, రవీందర్, పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ సంజీవరావు, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లు రాజీవ్‌గాంధీ హన్మంతు, గోపి, శశాంక, వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రావీణ్య, 4వ బెటాలియన్ కమాండెంట్ తదితరులు పూజలు చేశారు.

జ్వరంతో విద్యార్థి మృతి



యాకు (ఫైల్)

మహబూబాబాద్ రూరల్: జ్వరంతో బాధపడుతూ విద్యార్థి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి శనిగపురం శివారు వీరారంతండాలో శనివా రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. తండాకు చెందిన కేలోత్ సీతారాం – కళ దంపతుల పెద్ద కుమారుడు యాకు(18) అలియాస్ యాకుబ్ అనంతారం మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్న యాకును తల్లిదండ్రులు ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతడిని పరీక్షించిన వైద్యులు ఆరోగ్య పరిస్థితి విషమించిందని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో హుటాహుటిన యాకును హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఒకరు..



చిన్ని మృతదేహం

చిట్యాల: ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చి ట్యాల మండలం లక్ష్మీపూర్‌తండాలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన నానవేణి చిన్ని, బీనవేణి సారంగం కలిసి ద్విచక్రవాహనంపై పని నిమిత్తం జిల్లా కేంద్రం వెళా రు. పని ముగిశాక తిరిగి వస్తుండగా లక్ష్మీపూర్ తండా శివారులో ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో నానవేణి చిన్ని(70) అక్కడికక్కడే మృతి చెందాడు. సారంగంకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు గిద్దెముత్తారం గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ భూక్య రాజును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

దశదిన కర్మకు వచ్చి వెళ్తూ..

- రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బచ్చన్నపేట: బంధువు దశదిన కర్మకు హాజరై తిరిగి వెళ్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని కొడవటూర్ కమాన్ సమీపంలో శనివారం ఈ ఘటన జరిగింది. వివరాలిలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచనకోట గ్రామానికి చెందిన ఇమ్మడి యాదగిరి(55) బచ్చన్నపేట మండలం పోచన్నపేటలో తన కూతురు మామ చనిపోగా దశదిన కర్మకు హాజరయ్యాడు. కార్యక్రమం ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణంలో బచ్చన్నపేట నుంచి చేర్యాల వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో రఘునాథపల్లి మండలానికి చెందిన కుటుంబ సభ్యులు కారులో చేర్యాల నుంచి బచ్చన్నపేట వైపు వస్తున్నారు. ఈ క్రమంలో కారు అదుపు తప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో యాదగిరికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

లోకో వర్క్ బెంచెస్ ప్రారంభం



లోకో వర్క్ బెంచెస్‌ను ప్రారంభిస్తున్న రైల్వే సీఈఎల్ఈ తౌర్యా

కాజీపేట రూరల్: కాజీపేటలోని డీజిల్ లోకోషెడ్‌లో లోకో వర్క్ బెంచెస్, వర్క్ గేజేస్‌ను దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఎలక్ట్రికల్ లోకో ఇంజనీర్(సీఈఎల్ఈ) తౌర్యా శనివారం ప్రారంభించారు. అంతకుముందు డీజిల్ షెడ్‌లో పలు లోకో విభాగాలను సందర్శించి తనిఖీలు చేశారు. షెడ్ అభివృద్ధి, కార్మికుల సమస్యలు, కావాల్సిన సౌకర్యాల గురించి డీజిల్ షెడ్ సీనియర్ డీఎంఈ సందీప్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రిక్ లోకో షెడ్ సీనియర్ డీఈఈ ప్రశాంత సాయికృష్ణ, డీఎంఈ, ఏడీఎంఈ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వినతి

కాజీపేట డీజిల్ లోకో షెడ్‌కు తనిఖీ నిమిత్తం వచ్చిన తౌర్యాను డీజిల్ షెడ్ రైల్వే మజ్దూర్ యూనియన్ బ్రాంచీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి వినతిపత్రం అందజేశారు. షెడ్‌లో పనిభారానికి తగిన విధంగా కార్మికుల ఖాళీలను భర్తీ చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో మజ్దూర్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, నాయకులు పి.వేద ప్రకాష్, ఎ.శ్రీనివాస్, జానీ, గిరిమిట్ల రాజేశ్వర్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLATS FOR SALE

■ భీమారం మెయిన్ రోడ్ Reliance Trends షాపింగ్ మాల్ ప్రక్క సందులో మెయిన్ రోడ్ నుండి 3 ని॥ల దూరంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ నివాస్ నందు 2 BHK & 3BHK Flats అమ్మకానికి కలవు Good Ventlation, Ready to occupy. సంప్ర॥ 9849101554. [WA-2919]

HOUSE FOR SALE

■ వరంగల్, మట్టెవాడలోని రేకులపల్లి వాడలో తూర్పు ముఖముతో గల పాత ఇల్లు 113 Sq. yards పక్క రిజిష్ట్రేషన్ గలది, అమ్మకమునకు కలదు. సంప్ర॥ సెల్: 8331888842. [W-775812]

అద్దెకు ఇవ్వబడును

■ హన్మకొండ, గోకుల్‌నగర్‌లో 10000 Sft. ఏరియాలో ఎడ్యుకేషన్ అకాడమీ, హాస్టల్స్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ సెల్: 9866443983. [WA-6467]

PLOT FOR SALE

■ About 250 Sq.Yards to 500 Sq.Yards Residential Plot for Sale. Near NIT, Beside Bishop Beretta School, Fatimanagar. Contact Jayaraju: 9989635057 or Praveen: 8008422520. [HA-10057]

■ 150 Sq. yards Plot, Jangoan, Nidigonda, Beside Hyd-Wgl. Highway, Beside Jangoan Institute of Technology. Contact No. 9573700725. [M-8906]

SERVICES

■ IGLOO ICE CREAM అలాన్ హన్మకొండ వివాహాది శుభకార్యములకు సప్లయ చేయబడును. వెనిలా 4Lt-250/-, BS 4Lt-350/-, C nuts 4Lt-400/-, B Milk 1Lt-150/- PUR. Cell: 849165892, PRR Cell: 9849375236. [WA-6461]

CHANGE OF NAME

■ I, the undersigned **KODAKANDLA SRINIVASULU** (Old Name) R/o. H.No. 13-4-97/1, Gopalswamy Temple, Mattewada, Warangal, Warangal District - 506002, T.S., India, have changed my name as **KODAKANDLA SRINIVAS**, S/o. Kodakandla Prabath Sagar, (New Name) for all future purposes. [W-775811]

■ I, the undersigned **MOHAMMED ZAHEER** (Old Name) R/o. H.No. 11-23-2013/1, L.B Nagar, Warangal District-506002, T.S., have changed my name as **MOHAMMED ZAHEERUDDIN**, (New Name) for all future purposes. [W-775810]

SAVE WATER

■ ఫ్లోగార్డ్ వాటర్ ట్యాంక్ ఓవర్ ఫ్లో కంట్రోలర్స్ అమర్చబడును. ట్యాంక్ నిండగానే ఆటోమెటిక్‌గా మోటరు బంద్ అగును. సెల్: 8464856262. HNK. [WA-2393]

FINANCE

■ హౌజింగ్, బిజినెస్, పర్సనల్, మార్టిగేజ్ & ఉద్యోగస్తులందరికి పర్సనల్ ఋణాలు ఏ బ్యాంకులలో అయినా ఇప్పించబడును. & IT Returns, GST License చేయబడును. SRI SAI FINANCE, HNK. 7842279342. [WA-6459]

WANTED

■ Wanted Nursing Staff (ANM/ GNM) / ICU), Operation Theatre Staff, Receptionist, Maintenance Staff (A/c. Elect, Plumbing), Billing & Insurance, P.R.Os, Typist, PA's for a reputed Hospital. Cont: 9347481888, 7337222113, 9949499959. [WA-12456]

■ శ్రీరామ్ ఫైనాన్స్ వరంగల్-2 బ్రాంచ్‌లో ఫోర్ వీలర్, టూ వీలర్స్ లోన్ మరియు రికవరీ నందు పనిచేయుటకు ఆసక్తి గలవారు (Male) కావలెను. Q: ఏదైనా డిగ్రీ, వ॥ 28 సం॥లోపు అడ్రస్: Opp: కళ్యాణి స్వీట్ షాప్, బట్టల బజార్, వరంగల్. 9177706039, 9177755536. [W-775777]

■ భద్రకాళి ఫ్యాషన్ డిజైనర్ & బోటిక్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ ఆపరేటర్ మరియు లేడి వర్కర్ కావలెను. సంప్ర॥ 9603333176. [W-775900]

■ హన్మకొండ, వరంగల్, కాజీపేటలో పనిచేయుటకు యువతీ /యువకులు కావలెను. నెలకు 8000 + కమీషన్ ఇవ్వబడును. సంప్ర॥ 9989293453, 8897568645. [WA-5291]

■ Accounting and project Asst. Req: Any Degree M/F 25 to 35 yrs, Exp. Accounts, GST Tally, English experts can apply: amruthadharanaturals@gmail.com. Cell: 7981016232, HNK. [WA-6468]

■ Wanted Sales Executive for Delicious Farms Chicken Outlets in Warangal Required Sales related Exp. in any domain. Salary+ Bonus. Age: 25- 35yrs. Timings: 8am - 7pm. Cont: 8106112401. [W-775809]

■ వరంగల్‌లోని చికెన్ సెంటర్‌లో పని చేయుటకు అనుభవం గల వర్కర్స్ కావలెను. సెల్: 9701899441, 7780548945. [WA-6466]

■ Marketing Sales Executives (M) Sal: 12000+ TA+Inc. Q: Any Degree. Office Executives (F) Sal: 6000-8000+Inc. Q: Any Degree. Varmas Business Services, WGL. 8074214446, 8703550619. [W-775804]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ Wanted Agents: HNK లో నూతనముగా నిర్మించిన అపార్ట్‌మెంట్ నందు Flats అమ్మడానికి ఏజెంట్స్ కావలెను మంచి కమీషన్ ఇవ్వబడును. Cont: 9849101554. [WA-2918]

■ హన్మకొండ, వరంగల్‌లోని షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, గోదాములలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 12000–15000. సంప్ర॥ 8688072125. [W-1170513]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586. [G-779863]

■ మహారాష్ట్ర మరియు కర్ణాటక నందు పనిచేయుటకు అనుభవం ఉన్న సైట్ సూపర్‌వైజర్స్, డ్రైవర్స్ కావలెను PVR Projects Ltd Hyd. ఫోన్: 040-23348080, 23338080. E-Mail: adm.vineela@gmail.com [H-793551]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/-రూ॥ అదనపు లైను 60/- రూ॥లు మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ 9505507558
9010144453
వరంగల్ 9705748198
నర్సంపేట 9505507558
జనగామ 9951602871
మహబూబాబాద్ 9010144453
జయశంకర్ భూపాలపల్లి 9705748198

గమనిక


సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఓరుగల్లు ప్రజల ప్రేమ స్వచ్ఛమైనది





చిరంజీవి, రాంచరణ్‌లతో మంత్రి దయాకర్‌రావు, ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, రమేష్, హాజరైన ప్రేక్షకులు



డాన్స్ చేస్తున్న కళాకారులు

- మెగాస్టార్ చిరంజీవి
- హనుమకొండలో 'వాల్తేరు వీరయ్య విజయ విహార' సభ
- ప్రత్యేక ఆకర్షణగా మెగా పవర్‌స్టార్ రాంచరణ్

హన్మకొండ చౌరస్తా: 'ఓరుగల్లు ప్రజల ప్రేమ, వాత్సాల్యం స్వచ్ఛమైనది. ఈ గడ్డపై ఎన్నో సంవత్సరాల తర్వాత అడుగుపెట్టా. అప్పుడు ప్రజా అంకిత యాత్రకు వచ్చిన జనవాహిని, అభిమానం నేడు మళ్లీ కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది' అని మెగాస్టార్ చిరంజీవి ఆనాటి రాజకీయ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 'వాల్తేరు వీరయ్య' విజయ విహార విజయోత్సవ సభ శనివారం సాయంత్రం హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరిగింది. వేలాదిగా తరలివచ్చిన అభిమానుల నడుమ విజయోత్సవ సభ అట్టహాసంగా జరిగింది. ప్రత్యేక అతిథిగా మెగా పవర్‌స్టార్ రాంచరణ్ హాజరు కాగా సినీ దర్శకుడు బాబీ, నిర్మాతలు మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్, రవిశంకర్‌తో పాటు చిత్ర బృందం, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, అరూరి రమేష్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, నగర మేయర్ గుండు సుధారాణి, చిత్ర బృందం సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి మెగాస్టార్ చిరంజీవి, రాంచరణ్ షీల్డ్‌లు అందజేసి సత్కరించారు. అనంతరం రాంచరణ్‌కు మెగాస్టార్ చిరంజీవి వాల్తేరు వీరయ్య షీల్డ్‌ను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. అశేష అభిమానులను ఉద్దేశించి మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ వాల్తేరు వీరయ్య సినిమా విజయోత్సవ సభను ఎక్కడా జరుపుకుందామని తాము చర్చించుకుంటున్న సమయంలో స్వచ్ఛమైన అభిమానానికి ఓరుగల్లు ప్రజలు నిదర్శనమని అందుకే ఇక్కడ సభ నిర్వహించేందుకు సిద్ధపడినట్లు తెలిపారు. ఒక బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత ఆ స్థాయిలో సక్సెస్ అవుతుందని ఊహించలేదన్నారు. గ్యాంగ్ లీడర్, ఘరానామొగుడు లాంటి సినిమాల్లో మాదిరిగా మళ్లీ నన్ను అభిమానులకు అలా చూపించిన దర్శకుడు బాబీ, మంచి హిట్‌ను అందించిన నిర్మాతలు నవీన్, రవిశంకర్, ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు.

మేము క్వైట్‌గా ఉన్నంత వరకే..

మెగా పవర్‌స్టార్, చిరంజీవి తనయుడు రాంచరణ్ మాట్లాడుతూ 'ఇటీవల కాలిఫోర్నియాకు వెళ్తే.. ఓ మ్యాగజైన్ ఎడిటర్ మీ దగ్గర అభిమానం ఎలా చూపెడుతారు అని అడిగారు.. ఇప్పుడు చెబుతున్న అభిమానమంటే ఇలా ఉంటుంది' అని చూపెట్టారు. తనకు హిట్ ఇచ్చిన మైత్రి మూవీ మేకర్స్ నాన్నకు హిట్ ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. సినిమా అంటే ప్యాషన్, ప్రేమ ఉన్నవారే ఇలాంటి చిత్రాలు ఇవ్వగలరన్నారు. సినిమాలో పూనకాలు సాంగ్ నన్ను రవితేజ దమాకా సినిమా చూసేలా చేసిందని పేర్కొన్నారు. చిరు సినిమాలకు ఎవరు ముఖ్య అతిథులు ఉండరని, ఆయనే అతిథి అని అన్నారు. 'మా నాన్న చిరంజీవి చాలా సౌమ్యుడు. అందుకే నిశ్శబ్దంగా ఉంటున్నాడు. అతను క్వైట్‌గా ఉన్నంత వరకే ఏం చేసినా. లేదంటే పరిణామాలు వేరేలా ఉంటాయి' అంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. రాంచరణ్ చేసిన వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి అన్నారన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగింది.

బ్లాక్‌లో కొని చూశా: దర్శకుడు బాబీ

తాను ఇంటర్ చదువుతున్న సమయంలో హాస్టల్ గోడ దూకి రూ.200 వెచ్చించి బ్లాక్‌లో క్యాసెట్ కొని అన్నయ్య సినిమా చూశానని సినిమా దర్శకుడు బాబీ అన్నారు. వాల్తేరు వీరయ్య సినిమా హిట్ కావడానికి సహకరించిన దర్శకులు వీవీ వినాయక్, మెహర్‌రమేష్‌లకు సంగీత దర్శకుడు దేవీశ్రీప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమాను ప్రేమ, మా నాన్న ఇచ్చిన స్ఫూర్తితో చేశానని అన్నారు.

వరంగల్‌లో స్టూడియో పెట్టండి: మంత్రి ఎర్రబెల్లి

వరంగల్‌లో సినీ స్టూడియో పెట్టండి.. అందుకోసం స్టేజీపైన ఉన్న ఎమ్మెల్యేలు, నేను సీఎం కేసీఆర్, కేటీఆర్‌లతో మాట్లాడతామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. నిర్మాత నవీన్‌తో తనకు 20 సంవత్సరాలకు పైగా సన్నిహితం ఉందని, మంచి మిత్రుడని తెలిపారు.